మాతృస్పర్శ

– ఆశ

బాల్య స్మృతులు అమూల్యమైనవి తల్లి జో కొడుతూ పాడిన పాటలు గంధర్వగానాలు గోరు ముద్దలు తినిపిస్తూ చెప్పిన కథలు చెరగని ముద్రలు తండ్రి మెడలెక్కి స్వారి చేసిన క్షణాలు గర్వ కారణాలు తండ్రి మెచ్చి తెచ్చిన కానుకలు మదిలో పదిలాలు తల్లి గర్వాతి రేకంతో మురిసి కురిపించిన ముద్దుల వర్షాలు పన్నీటి జల్లులు

బిడ్డలకు తల్లిదండ్రుల అంత కొండంత హామి వారు చూపించే ప్రేమ వెల్లువ కాగా ఆ వెల్లువలో ధైర్యంగా సాగే చుక్కాని లేని కాగితం పడవలో ఎల్లలు ఒరిగిపోతే సరి చేస్తూ దరి జేరితే మద్యకు నెడుతూ ఆట పాటలతో కొనసాగే బాలల జీవిత యానానికి సారదులు తల్లిదండ్రులు జీవిత శిఖరాల్ని అదిరోహించడానికి నిచ్చెనలు వేసి తొలి మెట్టు మలి మెట్టు ఎక్కడం నేర్పించే ప్రదమ గురువులు

అందుచే ఎన్నెన్నో స్మృతులు ఎంతెంతో మదురమైనవి ఐతే అందుకు నోచుకోని దురదృష్టవంతులు అనేక మంది

అట్టి దురదృష్టానికి లోనై పుట్టుకతోనే తల్లిని పోగొట్టుకున్న కోవకు చెందినవాడు- నారాయణ

నారాయణ తండ్రి ఆరు నెలలు తిరక్కుండా మళ్ళీ పెళ్ళి చేసుకున్నాడు ఆ వచ్చిన యిల్లాలితో నారాయణ మీద ఆప్యాయత వుండదు ఉండబోదని అతడికి ముందే తెల్సు తెలిసినా చేసుకున్నాడంటే అది అతడి అవసరం స్వార్థం అనేస్తారుగాని ఆ మాట తప్పు ఐతే భర్త పోయిన స్త్రీ మళ్ళీ పెళ్ళాడితే ఒప్పా? అని ఎవరడిగినా ప్రస్తుత సమాదానం తప్పేగాని బావిలో ఒప్పు అనక తప్పని రోజులు వస్తాయి ఇప్పుడిప్పుడే కొన్ని సందర్భాలలో కొందరు ఒప్పుగా అంగికరిస్తూనే వున్నారు ఒకప్పుడు సతి సహగమనం ఒప్పు ఈనాడది తప్పు ఇది ఆ మాదిరే అలాగే సాంఘిక న్యాయ పరిదిలోకి రాక తప్పదు

కంటికి మెల్ల అందం కళ్ళు గుడ్డిదయినా మెల్ల మెల్లే గుడ్డిలో మెల్ల నారాయణకొక మేనమామ

మరుసటి తల్లి పోషణలో బిడ్డకి బ్రతుకు ఎగుడు బాటను నడవక తప్పదని గ్రహించి నారాయణని సానుభూతితో తానై తనింటికి తెచ్చుకున్నాడు

నారాయణ బ్రతుకులో అదొక మలుపు

శ్రీహరి భార్య అతడికి స్వయానా మేనమామ కూతురు నారాయణని ఆప్యాయంగా అందుకుంది

విశాల నేత్రాలూ అందమైనవే మెల్లకి తోడు వైశాల్యం మరింత అందం శ్యామల శ్రీహరికి స్వయానా మేనమామ కూతురే కావటం నారాయణకి దురదృష్టంతో పాటు దొరికిన అదృష్టం

అతడి బాల్యం ఎగుడు బాట నుండి మళ్ళీ ఆహ్లాదకరమైన దిగుడు బాట నుండి సాగకపోయినా సాఫీగా సాగటం అదృష్టమే మరి

శ్రీహరికి శ్యామలకు పిల్లలు తమకి వుండనే వున్నారు బాద్యతగా నారాయణ బరువు నెత్తిన వేసుకున్నా తమ పిల్లలకు పంచి యిచ్చే ప్రేమలో నారాయణకి సమవాటా ఏనాడూ పంచి యివ్వలేకపోయారు అది సహజం అంటే యింతో ప్రేమ చూపేవారు అదీ నారాయణకి జరిగిన మేలు

తనకెంత మేలు జరిగింది ఆ పెరుగుతున్న పసి వాడైన నారాయణకి అవగాహన కాలేదు పసి మనసుకు వెలితి స్పష్టంగా గోచరించేది తేడా తేటతెల్లంగా కనిపించి బాదించేది మామయ్య తనకయితే మిఠాయి తేడు అడిగినా తేడు గౌరికైతే ఏడిస్తే చాలు పొట్లాం!

అత్తయ్య తనకైతే రవంత పెడుతుంది గౌరికైతే పొట్లం పొట్లాం!

యిలాటి తారతమ్యాలనేకం పసి మనసు వూప శక్తిని పెంచాయి

నారాయణకి తన తల్లి ఎవరో తెలీదు కాని తనకి



ఒ తల్లి వుండేదనీ ఇప్పుడు లేదనీ తెల్సిపోయింది చచ్చిపోయిందనీ తన వద్దకెప్పుడూ రాదనీ తెల్సిపోయింది తండ్రి ఎప్పుడైనా వచ్చే వాడు కనుక తండ్రంటూ ఒకడున్నాడనీ ఎపుడైనా ఓసారి వస్తుంటాడనీ తెలుసు

వచ్చినపుడల్లా మిఠాయి తెచ్చేవాడు తండ్రి పొట్లాం పొట్లామే యిచ్చేవాడు తనకి కానీ తనకే కాదు గౌరికి, నాగుకి యింకా పెద్దవాళ్ళయిన రాముడికి రంగడికి కూడా తలో పొట్లం తెచ్చేవాడు

మామయ్య అలా తేడెందుకు?

నాన్నయినా అన్నీ తనకివ్వడెందుకు?'

ఎందుకో తెల్సేది కాదు నారాయణకి ఎంతయినా నాన్న మంచి అనిపించేది నాన్న కోసం ఆ పసి కళ్ళలో నిరీక్షణ వుండేది

నీతో వచ్చేస్తా నాన్నా' అనేవాడు తండ్రి వచ్చినపుడల్లా తండ్రి నిట్టూర్చి- ఇపుడొద్దులే బాబూ' ఈ మాటు వచ్చినపుడు తప్పక తీసుకెళ్తాగా అనేవాడు ఎప్పటికప్పుడు ఆ మాటలనేటపుడు ఎత్తుకుని ముద్దాడి బుజ్జగించేవాడు నాన్న కళ్ళల్లో నీళ్ళు చూసేవాడు నారాయణ

ఏడుస్తాడెందుకు? అనుకునేవాడు తన కళ్ళల్లోనూ నీళ్ళు తిరిగేవి ఎందుకో? ఏడుపుకాదది- ఏమిటో తెల్సేది కాదు అందుకే అది తెలియకే- ఏడుస్తావెందుకు? అని ఏనాడూ నాన్నని అడగలేకపోయేవాడు



నాగు మారాం చెయడం చూసేవాడు నారాయణ మారాం చేస్తే మామయ్య వాడడిగింది తెచ్చి యిచ్చేవాడు

–నాకూ ఒక బంతి మామయ్యా! అన్నాడు నారాయణ

వాడికి తెచ్చాగా! దాంతో నువ్వూ ఆడుకో అన్నాడు మామయ్య

ఊఁ ఊఁ నాకూ ఒకటితే మారాం చేశాడు నారాయణ– అలాగేగా నాగూ చేశాడు!

చీ నోర్ముయ్ వెదవాయ్! దాంతో నే ఆడుకోమని చెప్పడంలా? కసిరి పారేశాడు మామయ్య

ఉలిక్కి పడ్డాడు మామయ్య అది మామయ్య కోపమని తెలుసు అత్తయ్యని రాముణ్ని రంగణ్ని అలా కసిరినపుడు చాలాసార్లు చూశాడు

ఐతేనేం ధైర్యం తెచ్చుకున్నాడు నారాయణ

ఊఁ ఊఁ నా కొక బంతి కావాలి దీర్ఘం తీశాడు

చెళ్ళు మంది చెంప

ఝల్లుమంది గుండె

చప్పున కళ్ళల్లోకి నీళ్ళొచ్చాయి

పోనిద్దురూ పసివాడు అంది అత్తయ్య ఎందుకందో యింకా కన్నీళ్ళొచ్చాయి– అత్తయ్య ఆ మాట అన్నాక ఏమనుకున్నాడో మామయ్య వచ్చి పూరుకోరా చెప్పిన మాట వినాలి మరి అని దగ్గర్కి తీసి తల నిమిరాడు అప్పుడైతే మరీ పెద్దగా ఏడు పొచ్చేసింది ఎందుకో– తెలియలేదు మామయ్య నాన్న కాదుగా అని మాత్రం జ్ఞాపకం వచ్చింది

ఆ తర్వాత తండ్రి వచ్చినపుడు నేనూ నీతో వచ్చేస్తా అని మారాం చేశాడు నారాయణ మామూలుగా తండ్రి రాజయ్య ముందు వద్దన్నాడు ఊఁ ఊఁ వచ్చేస్తా మారం చేశాడు నారాయణ మామయ్యగాడుగా నాన్న అనే ధైర్యం కొట్టడు అనే నమ్మకం

కొట్టలేదు రాజయ్య మారాం చేయగా చేయగా సరే నన్నాడు సంబరపడిపోయాడు నారాయణ అక్కడ పిన్నితో అలాగుండాలి యిలా గుండాలి అని ఎన్నెన్నో చెబుతున్న తండ్రి మాటలు అసలు వాడి చెవినే పడలేదు

రాజయ్యతో పాటు వచ్చిన నారాయణని చూడగా రాజయ్యకి కనిపించకుండా మూతి విరిచింది కనకం

మీ ఎన్నిరా! అంటూ పరిచయం చేస్తున్న తండ్రితో నాన్నా! పిన్ని మూతి వంకరా?! అన్నాడు అమాయకంగా

కాంతానికి రావటాన్కి నవ్వొచ్చింది గాని, ఆంతర్యం గ్రహించిన రాజయ్య కళ్ళు జేవురించేసర్కి ఆమె కొచ్చిన నవ్వు అణగారిపోయి ఆరి బడవా! అని మనసులో క్రోధంగా మారిపోయింది

రాజయ్య అటు గడప దాటగానే బడవా! నా మూతి వంకరటరా? అంటూ నారాయణ బుగ్గలు పొడిచింది

నీ మూతి వంకరగా కనబడితేనూ బిక్కమొహమేశాడు నారాయణ బుగ్గలు

మాతృస్పర్శ

నొప్పెట్టాయి మరి

నోర్ముయ్! దొంగ సచ్చినోడా! ఆ యిల్లు తుడువ్ – అంటూ చేతికి చీపురిచ్చింది

ఇల్లెపుడూ తుడవలేదు నారాయణ కానీ అత్తయ్య రోజూ తుడవటం చూస్తూనే వున్నాడు గదా! అందులో నేర్చుకో వాల్సిందేముంది?అందుకని రాదు అనకుండా యిల్లు తుడిచాడు

తరక తరకలుగా మిగిలిపోయిన తుక్కుని చూసి చిన్న గది తుడవడంకూడా రాదురా నీకు? అంది

ఎపుడూ తుడవలేదు పిన్నీ సంజాయిషీ చెప్పుకున్నట్లు చెప్పాడు

అంట్లు తోమడమొచ్చా!

రాదు పిన్నీ!

అల్లాగ్గా! తినడమొచ్చా? నొక్కి పలికింది కనకం వ్యంగ్యాన్నర్థం చేసుకునే వయసు కాదు నారాయణది

ఎందుకు రాదూ– వచ్చు! అనేశాడు

ఐతే తిందువు– తిందువులే వుండు అంటూ ఓ మొట్టు మొట్టింది కనకం

పిన్ని ఎందుకలా మొట్టిందో తెలీలేదు నారాయణకి ఏడుపూ వచ్చింది దాంతో బయమూ వేసింది ఎందుకో? ఎడుపు అణుచు కుంటూంటే ఏడవకూడదబ్బాయ్! యిపుడేవన్నానని? ఏమైంది?మీ నాన్నొచ్చాక లేనిపోని మాటలుగాని చెప్పావా చీపురు తిరగేస్తాను జాగర్త! అని హెచ్చరించింది

హడలి పోయాడు నారాయణ

కనకం ఒక్కొక్క చేష్ట ఆ హడలును పెంచింది

ఆ హడలు పెరిగి యింతై అంతై ఒకే ఒక్కమాటని పించింది నాన్న దగ్గర– నే మామయ్య దగ్గర కెళ్ళిపోతా అన్నాడు నారాయణ

మూడు రోజులకే పిడికి మొహం మొత్తిందన్నమాట అంతేలే! సవతల్లన్నాక అంతేమరి అనుకున్న రాజయ్య తిరిగి శ్రీహరికి అప్పగించాడు నారాయణని

ఎండలోంచి నీడలో కొచ్చినట్లనిపించింది నారాయణకి

నలుమూలలా సిరా పూసుకుని వచ్చిన కార్డందుకుని ఏవండోయ్ అంటూ గావుకేక పెట్టింది శ్యామల శ్రీహరి కంటూ దగ్గరి వాళ్ళెవరూ లేరుగాని తన కిద్దరు చెల్లెళ్ళున్నారు

ఏవిఁటోయ్ ఆ ఖంగారు? అంటూ వచ్చిన శ్రీహరి ముక్తసరిగా మూడు ముక్కల్లో వ్రాసివున్న రాజయ్య మరణవార్త చదివి పాపం! రాజయ్య పోయాడట! అన్నాడు

రాజయ్య అయినవాడే అయినా, తాను బయపడ్డ దుర్వార్త గాదు శ్యామల మనసు కుదుట పడ్డది అక్కడే వున్న నారాయణని చూసి జాలిగా పాపం!నష్ట జాతకుడు అంటూ తల నిమిరింది

అంటే? అన్నాడు నారాయణ అమాయకంగా

మీ నాన్న చచ్చిపోయాడురా! విశదీకరించాడు శ్రీహరి

పోయాడట అన్నపుడు అర్థం కాలేదు ఎనిమిదేళ్ళ నారాయణకి

చచ్చిపోయాడు అన్నాక తెల్సింది

నాన్న చచ్చిపోయాడా? అంటూ బావురుమన్నాడు

ఆ తర్వాత స్కూల్లో వేశాడు నారాయణని

పగిలిన పలక, విరిగిన బలపం బరువనిపించలేదు మొదట శ్రీహరికి

వాచకం కొనమన్నారు మేష్టారు అని నారాయణ చెప్పినపుడు పాత దేదైనా దొరుకుతుందేమోనని యిల్లంతా వెదికాడు అటకమీద బొషాణంలోనూ వెదికాడు పంతులు కొట్టాడనీ పుస్తకం లేకపోతేబళ్ళోకి రావద్దన్నారనీ ఏడుస్తూ నారాయణ చెప్పినపుడు– చదువు ఖర్చుతో కూడినపని అని అర్థమైంది

ఏం చదువులో ఏం పాడో? అంటున్న శ్రీహరితో –

వాడికి చదు వెందుకు లెద్దురూ! అంది శ్యామల మరేం చేద్దాం!

వున్న నాలుగు గొడ్లనీ పేడు తోలుకు మేపుకు రాలేడా? మధ్య పాలిగాడెందుకు? దండగ! అంది శ్యామల

శ్యామలా! అన్నాడు శ్రీహరి నొచ్చుకున్నాడు

శ్రీహరిని గమనించిన శ్యామల– అదిగాదండీ అని ప్రారంభించి వాక్యం పూర్తి చెయ్యకుండానే ఆగిపోయింది

గొర్రెతోక బెత్తెడు అన్నట్లు ఎదుగు బొదుగులేని సంసారం శ్రీహరిది మరో దురుద్దేశ్యంతో అనలేదు శ్యామల ఆ మాట ఆ విషయం అర్థం చేసుకున్న శ్రీహరి– అంతేలే– అంతే– అలాగే జేద్దాం! అనేశాడు

ఆ మాట లాలకిస్తూ అక్కడేవున్న నారాయణ నేను గొడ్లని మేపుకొస్తా మామయ్యా! అనేశాడు ఎందుకంటే ఎక్కడికి వెళ్ళినా ఒంటరివాడుగా అనుభూతి పొందేవాడు నారాయణ నలుగురు చుట్టూ వుండికూడా ఒంటరిగా మిగలడం మహాకష్టం మానవజాతిలో ఎదుటివాడిలో సమానతలు వెదకడం పైకి కనిపించని ఒక నైజం

నారాయణ బళ్ళో చేరినా తనలాంటి వాడు తన కింకొకడు తటస్థపడలేదు

నీకు అమ్ముందా? నాన్నున్నాడా? అని అందర్నీ అడిగేవాడు నారాయణ ఏ ఒక్కడైనా లేదు అనాలని నారాయణ కోరిక ఎందుకో ఆఁ! వున్నారు అన్న సమాధానమే వినేవాడు తను తనలాటి అనాద ఏ ఒక్కడూ లేనందున బళ్ళోనూ ఒంటరిగానే వుండేవాడు నారాయణ అంతేగాక మేష్టారు అందరిమీద ఒక రీతిగానూ తనమీద మరో రీతిగానూ చెలాయించడం నారాయణకి నచ్చేదిగాదు ఏ పని, కాని పనీ నారాయణకే చెప్పి మరీ ముఖ్యంగా ఒరే నారీ! కాస్త కాళ్ళొత్తరా!

అన్నప్పుడు మాత్రం చిన్నతనం అంటే ఏమిటో సరిగా తెలియకపోయినా చిన్నబోయేవాడు నారాయణ అందుచేత ఒంటరివాడు నలుగురి మద్యా వుండి ఒంటరిగా మిగిలేకంటే ఒంటరిగా ప్రకృతిలో మిగిలిపోవటం మేలనుకున్నాడో ఏమో- పశువుల్ని కాసుకురావడాన్కి మామయ్య అడగక ముందే ఒప్పేసుకున్నాడు ఎంచక్కా చెట్లూ చేమలతో ఆడుకోవచ్చు అనుకున్నాడో ఏమో!

తనకున్న నాలుగు పశువులో కొత్త గనుక నానా తంటాలూ పడుతూంటే పాతిక పైచిలుకు పశువుల్ని కూడా పళ్ళేసి పెట్టింది- తనకంటే ఓ చిన్నఎల్ల

కొత్త అబ్బాయా ? అంటూ

ఊఁ!

నీకు అమ్మా అయ్యా లేరా?

లేరు!

నాకూ లేరు అదేదో సంతోష వార్తలా కనులు పెద్దవి చేసి చెప్పింది

నిజం! సంతోషవార్త విన్నట్టే అడిగాడు నారాయణ

నిజం నొక్కి చెప్పిందా ఎల్ల

నీ పేరు?

లచిమి నీదో?

నారాయణ

ఈ నాలుగ్గొడ్లేనా?

ఊఁ

ఒకింటివా రెండిళ్ళవా?

మా మామయ్యవి!

సొంత మామయ్యవా?

ఆఁ

ఏవిత్తాడూ?

ఏవిఁస్తాడేంటి?

డబ్బులివ్వడా?

ఊహుఁ

బువ్వయినా పెడతాడా?

ఆఁ!

కడుపు నిండా పెడతాడా?

ఆఁ!

ఎట్టెట్టా? అని ఆశ్చర్యపోయింది లక్ష్మి- నాలుగిళ్ళ వాళ్ళూ నాలు గింతలు పెట్టినా ఎన్నడూ కడుపు నిండని లక్ష్మి

స్వంత మామయ్య లక్షిమి! అని మొదలు పెట్టి తన కదంతా చెప్పుకున్నాడు నారాయణ

తన కథా మొదలుపెట్టి టూకీగా చెప్పుకుంది లక్ష్మి

అమ్మెవరో అయ్యెవరో, అసలెలా గుంటరో నాకు తెలీనే తెలీ దబ్బయా! నువ్వేనయం నీ బాబుని సూడనైనా సూశావు ఎవురో ముసలమ్మ నన్ను పెంచిందట ఆ ముసిలిది గుర్తు నేదు నాకు

ఎవురో చెప్పడం అలాగని ఆ ముసల్దానికి నేను చెత్త డబ్బాలో దొరికానంట ఆ ముసిల్ది సచ్చేనాటికి నాకు నాలుగు మాట లొస్తున్నాయంట దయతలసి ఆయమ్మింత ఈయమ్మింత కూడెడితే దానిమిద బతుక్కొచ్చానంట

నాకు గేపకమున్నగాడికి ఆ యింటా ఈ యింటా అడుక్కుతినడమే గేపకం ఒక రోజేమో సాయిత్రమ్మగోరు కేకేసి ఒసే లచ్చిమి! యిట్టా అడుక్కొపోతే నాకు నాలుగ్గొడ్లున్నాయి మల్లేసుకు రాలేవంటే! ఇంత కూడిస్తా అనింది

మల్లేసు కొత్తా తల్లీ! అన్నా అంతే ఆ ఎనకనే ఎంటింటనే సుబద్రమ్మగోరు మాలచ్చవమ్మగోరు కూడా అల్ల గొడ్లని మల్లేసుకురమ్మని ఆల్లూ యింత కూడేత్తా వన్నారు ఆ రోజునుంచి ఆ నాలుగిళ్ళలో మిగులూ, తగులూ యింత పెడితే అది తిని పొతా సొతా యిస్తూంటే కట్టుకుంటున్నా!

అయితే పప్పేసి చారేసి అన్నం పెట్టరా?

మి అత్తయ్య అలా పెడతదా?

ఆఁ! నెయ్యికూడా అప్పుడప్పుడేస్తది తెలుసా!

అబ్బా!

ఆలోచనలో పడ్డాడు నారాయణ

మానవుడు మానవుని అసహాయతను ఎందుకుంటాడు అని నారాయణ కేం తెల్సు పాలికాపుకి ప్రత్యేకించి పది రూపాయలు జీతమిచ్చేకంటే దిక్కులేని లక్ష్మి కింత మిగులూ తగులూ పడేసి, పొతాసొతా యిస్తే పుణ్యానికి పుణ్యమూ దక్కుతుంది లాబానికి లాబమూ వుంటుందనుకునే సావిత్రమ్మల్లాంటి వారుంటారని నారాయణకే గాదు లక్ష్మికి మాత్రం ఏం తెలుసు?

ఆరోజంతా ఎన్నెన్నో కబుర్లు చెప్పుకున్నారు నారాయణ లక్ష్మి ఏవిటో గాని యిద్దరికీ సంతోషంగా గడిచింది కాలం

రేపు కూడా యిటే పేరా అబ్బాయా అని ఎడిపోయేటపుడు కోరి యిటు కోసే రావాలి తెల్సిందా? అని రెట్టించింది కూడా లక్ష్మి

అలాగే హామి యిస్తున్నట్టు చెప్పాడు నారాయణ

నారాయణది పట్నాన్నానుకుని వున్న పల్లైతే లక్ష్మిది పట్నం రాను బోను ఆరుమైళ్ళైనా వుంటుంది తిప్పట నారాయణ కంత బాదలేదు

పట్నమొచ్చెయ్య కూడదా అబ్బాయా! అక్కడ నలాంటోళ్ళకి ఏ పని చేసి పెట్టినా డబ్బులిత్తారు అన్నదొకసారి లక్ష్మి వివరాలడిగితే కొన్ని చెప్పింది బిందెడు నీళ్ళు మోసి పెడితే పావలా యిస్తారన యింటిచాకిరి చేసి పెడితే `డబ్బులిత్తారనీ తనకయితే అన్నీ తెలియవుగాని పట్నం మొస్తే అన్నీ నికే తెలుస్తాయనీ చెప్పింది దాంతో నారాయణకి పట్నమెళ్ళి తనూ సంపాదించుకోవాలనే కోరిక కలిగింది మామయ్య ఒప్పుకుంటాడా? ఒప్పుకోడని అనుమానం- మరైతే ఎలాగ?

ఎలాగని మంతనాలాడాడు లక్ష్మితో

నాకో ఉపాయం తట్టిందబ్బాయా?

ఏంటది?

పొద్దుటేలే యింత తినొత్తావుగా? రాంగానే ని గొడ్లన్ని నా గొడ్లల్లో కలిపెయ్ నేం జూసుకుంట ఒక్కురుకున పట్నంవెల్లు ఎంతసేపు? అరగంట పట్నం వెరుగుదునన్నావుగా! నాలు గదులూ తిరుగు ని బోటి పిలగాళ్ళు రకరకాల పన్లు సేతూ అగపిత్తరు అలాంటోళ్ళని ఎవుర్నో ఒకర్నడుగు - పని సూపెట్టమని అల్లేసూపిత్తారు నీ అద్దుట్టం మరి పెందరాళే వొచ్చేయ్- లేపోతే నీ గొడ్లో! అని నవ్వింది నాల్రోజులు తిరిగావంటే ఎదో ఒకటి దొరుకుద్ది అని ముగించింది

బలే, లక్షిమి బలే! నీ మాట పెకారం దొరకాలే గాని మనిద్దరం కలుసుందాం అనేశాడు నారాయణ ఆ మాటల్లో నిజమైన కోరికుంది లోతులేదు

మరినా గొడ్లో!

ఇంకా ఈ గొడ్లెందుకు? నేను తెచ్చి పడేత్తే నువు వండి పడేత్తావ్!

మొగుడూ పెళ్ళాలాట ఆడుకుందామా! అమాయకంగా అడిగింది లక్ష్మి ఆ ఆట అనేక మంది ఎల్లలు ఆడు కోగా చూస తనూ ఆడాలని ఎంతగా ఉబలాట పడినా తన నెవ్వరూ జేరనిచ్చేవారు గాదు

ఆఁ- అదేననుకో అనేశాడు నారాయణ- అంత



ఆటోమాటిక్ రిస్ట్‌వాచి

వెల • 25 రూపాయలు మాత్రమే.
21 జ్యువెల్స్, హెచ్. ఎం. టి. ఆటోమాటిక్ రిస్ట్‌వాచి, మా చెయిన్ సిస్టమ్‌తో పొందవచ్చును. 3 సం. గ్యారంటీ. రు. 25 లకే లభించును.

పోస్టేజీ ప్యాకింగ్ చార్జీలు రు. 10/-.

SANTI TRADING Co (A)
P O. Lalbigha (NAWADAH)

LOANS

Available loans even without Mortgage / Pledge / Guarantors / Properties For details, kindly write in English, alongwith self-addressed & stamped envelope, to:

Satna Syndicate Banker
SATNA—485 001 (M. P)

ఇంకా పొడుగు ఎదగండి

2'' – 8''
నూతన శాస్త్ర పద్ధతులలో వ్యాయామములతో ఎక్కువ పొడుగుకండి ఆరోగ్యవంతులు అవండి స్త్రీ పురుషులకు ఎల్లరకు అనువైనది దీని వంటి కోర్సు, లేక పుస్తకం మరొకటి ఎంతమాత్రం లేదు వివరములకు హిందీలోగాని తెలుగులోగాని ఉచితం

NEW C.T. HOSPITAL
806, Dr. Mukerjee Nagar, Delhi-9.

హెచ్. ఎం. టి.
ఆటోమాటిక్ రిస్ట్‌వాచ్

వెల • 25 రూపాయలు మాత్రమే.
21 జ్యూయల్స్, హెచ్.ఎం.టి. ఆటోమాటిక్ రిస్ట్‌వాచి చెయిన్ సిస్టమ్ కలిగినది. ఏడేళ్ళ గ్యారంటీ. కేవలం 25 రూపాయలు మాత్రమే. పోస్టేజీ ప్యాకింగ్ ఛార్జీలు అదనంగా పది రూపాయలు.

ANITA TRADING ..(B)
P.O. Sheikhpura (MONGHYR)

మాతృ స్పర్శ

అమాయకంగానూ

* * *

దేవకమ్మ వితంతువు

భర్త వదిలి వెళ్ళిన వ్యాపారాన్నే తాను చేపట్టింది అదొక చిన్న హోటలు భర్త రీతిగా కాక ఉదారంగానూ గాక సజావుగా సిబ్బంది జీతాల్ని పెంచింది శుచికి రుచికి ప్రాదాన్యత నిచ్చింది దాంతో ఆ హోటలుకి మంచి పేరొచ్చింది అదిగాక కౌంటరు మీద దేవకమ్మ ఓ ఎట్రాక్షను!

దేవకమ్మకి ఒక్కతే కూతురు – ఐదేళ్ళ మాదవి

దేవకమ్మకి అనాద పిల్లంటే జాలెక్కువ అంచేత హోటలు తన ఆద్వర్యంలోకి రాగానే ఖాళీ ఏర్పడ్డపుడల్లా అనాదుల్ని వెదికి ఆఖాళీని భర్తీ చేస్తూ వచ్చింది ఏ అనాధైనా వచ్చి పనికోసం యాచిస్తే ఖాళీవుంటే వెంటనే పన్లోకి తీసుకునేది లేకుంటే వాడికెంతో కొంత యిచ్చి వేళను బట్టి యింత టిఫినో బోజనమో పెట్టి మరొకసారి రమ్మనీ ఖాళీవుంటే తప్పక యిస్తానని చెప్పి సాదరంగా పంపేది

ఏముహూర్తాన బయల్దేరాడో గాని నారాయణ ఆరోజే దేవకమ్మను కలవడం జరిగింది వెళ్ళా విశేషమేమిటో గాని ఆరోజు ఓ క్లీనర్ పని ఖాళీగా వుంది నారాయణ పంట పండింది కాపి, టిఫినూ రెండు పూటలా తిండి పెట్టి పది రూపాయలు దాకా యిస్తాననే సరికి పొంగిపోయాడు నారాయణ

లక్ష్మి కూడా పొంగిపోయింది– ఆ మాట వినగానే

మామయ్యతో ఈ మాట చెప్పగానే సరేనన్నాడు ఆపది పదిలంగా తెచ్చి నాకివ్వాలి అని కూడా అన్నాడు సరే అనక తప్పిందిగాదు నారాయణకి

మరి తాను లక్ష్మికి యిచ్చిన మాటో!

న మాటకెలాగని నారాయణ బాద పడ్తోంటె– నామాట కేం లెద్దూ! ముందు నీకు దారిదొరికిందంతే చాలు నా గొడ్లు నాకున్నాయిగా! అంది

నారాయణకి లక్ష్మిమీద ఎంతో సానుభూతి ఎరిగింది దినమంతా శ్రమపడి చివరికి ఎంగిలాకులు తినడం దుర్దశ అనే బాద ఆ ఎనవాడిలో కలిగింది

శ్రద్దగానూ నమ్రతగానూ పనిచేసి అనతికాలంలోనే యిష్టుడయ్యాడు దేవకమ్మకి నారాయణ ఒకనాడు సాహసించి ఆమె వద్ద బయట పడ్డాడు అమ్మగారూ! మా లక్ష్మికి ఏదైనా పనియివ్వరా? అని అర్థించాడు

అతడి కదంతా వినివున్న దేవకమ్మకి ఆ లక్ష్మి ఎవరో అర్థంకాలేదు

ఎవర్రా ఆ లక్ష్మి!

చెప్పకు పోయాడు నారాయణ

వింటున్న దేవకమ్మ కళ్ళల్లో తిరిగిన నీళ్ళని నారాయణ గమనించనే లేదు కదంతా విన్నాక లక్ష్మిని చూడాలన్న తపన ఆమెలో కలిగించని వాడికి తెలియదు కథ ముగించి–

అమ్మగారూ! అని ఆగాడు అర్థోక్తిగా

వెంటనే వెళ్ళి లక్ష్మిని తీసుకురా నారాయణా! అంది

ఈ ఏళప్పుడు ఎక్కడో గొడ్లకాడుంటుందమ్మగారూ! రాత్రికి గాని తీసుకురాలేను

అలాగే రాత్రికే ఈ రాత్రికే తీసుకురావాలిసుమా! తప్పదన్నట్లు చెప్పింది దేవకమ్మ

* * *

జీవి దొరవయసులో దేనినో కోరుతుంది కోరడమే గాదు కోరిన దానిని పొందడానికే వురకలు వేస్తుంది

మానవులందుకు అతీతులు కారు

కృత్రిమ సాంఘిక జీవనంలో బిడ్డలకు కోరికలు వెర్రి తలలు వేయరాదని చెప్పినా తప్పటడుగు వేస్తారనే బయంతో సకాలంలోనే పెళ్ళి చేయడానికే పూనుకుంటారేగాని– పెళ్ళవగానే సవాలక్ష సమస్యలు కులం గోత్రం ఆస్థి అంతస్తు– ఇలా ఎన్నెన్నో!

పెళ్ళి చేసుకునేది ఎల్లలయితే – చేయించేది పెద్దలు!

ఎల్లల్లో వుండే తహతహ పెద్దలు పసిగట్టలేరు నాబిడ్డ బుద్ధిమంతుడు లేక బుద్ధి మంతురాలు అని ధైర్యంతో అవీ యివీ బేరిజు వేసి చూడడంలో కాలయాపన చేస్తారు అనవసర తాత్సారం చేస్తారు

వాస్తవానికి దేవకమ్మ తండ్రికి అలా తాత్సారం చెయ్యాల్సిన అవసరం లేదు ఒక్కగానొక్క బిడ్డ కావాల్సినంత ఆస్థి

ఏవేవో వెదుకుతూ మోతాదుని మించిన తాత్సారం చేశాడాయన ఆ లోగా జరగరానిది జరిగిపోయింది ఆ తప్పు దిద్దుకోడానికి మూడే మూడు మార్గాలు అందుకు కారకుడైన వాడు సై అంటే వాడితో ముడి పెట్టడం మొదటి ఎ ం కాని నూటికి తొంభై తొమ్మిది మంది సై అనరు ఒక వేళ అన్నా మరో కారణమేదో అడ్డు తగుల్తుంది కులమో అంతస్తో! రెండోది భ్రూణ హత్య యిది మహా పాపమనే బయమే గాక అందుకు తోడ్పడే వారు బహు తక్కువ తోడ్పడ్డా పెద్ద ప్రాణికి అపాయం కలగవచ్చు మూడో మార్గం గుట్టు చప్పుడు కాకండా కని పారెయ్యటం

పెద్దప్రాణి ఆత్మహత్య చేసుకునే సందర్భాలనేకం అలాంటి సందర్భంలో సమస్యే లేదు చేసుకోనప్పుడే వచ్చే చిక్కల్లా

దేవకమ్మ అందుకు సాహసించలేదు కలిగిన వారి బిడ్డ కావటాన తిట్టినా కొట్టినా చివరికి బిడ్డను కడుపులో పెట్టుకున్నారామె తల్లిదండ్రులు కన్నబిడ్డను మాత్రం పారెయమన్నారు– తప్పదన్నారు– పారేసింది దేవకమ్మ– ఆడ బిడ్డను కని అది కడుపులో నిత్యాగ్ని మవుతుందని ఆక్షణాన అంతగా గుర్తించలేదు

శోకాల్లో కెల్లా విశిష్టమైన శోకం గర్భశోకం ఆరని చిచ్చు కట్టెను పారేయడానికే విలవిల్లాడే తల్లి –

చిత్రంలో (కుడి నుంచి) శ్రీ ఎ కె ఎస్ రావు, శ్రీమతి జయసుధ, శ్రీ ఎల్ ఎం కోట, శ్రీ శర్మ

కొత్త ఫార్ములాతో గోద్రెజ్ వారి "బెన్సో"

ప్రముఖ సినీనటి శ్రీమతి జయసుద సోమవారంనాడు గోద్రెజ్ కంపెనీ వారి 'బెన్సో నీలి డిటర్జెంట్ పౌడరును మార్కెట్‌లోకి విడుదల చేశారు

తొలుత గోద్రెజ్ కంపెనీ దక్షిణప్రాంతపు సేల్స్‌మేనేజరు శ్రీ ఎ కె ఎస్ రావు బెన్సో పౌడరు వైశిష్ట్యాన్ని వివరిస్తూ - పూర్తిగా కొత్త ఫార్ములాతో తయారు చేసిన ఈ పౌడరులో అపాయకరమైన రసాయనాలేవీ వాడలేదు కాబట్టి చేతులు మండడం మొరటు తేలడం నానబెడితే బట్టలు చెడిపోవడం వంటి సమస్యలు లేకపోగా - దరలు ఆకాశాన్నంటుతున్న ఈ రోజుల్లో అతితక్కువ దరకు - అంటే కిలో గ్రాము ఒక్కింటికి రూ 8 25 కే (పన్నులతో సహా) ఈ పౌడరును విక్రయిస్తున్నట్లు తెలిపారు

కార్యక్రమానికి అద్యక్షత వహించిన ప్రముఖ తెలుగు రచయిత్రి డాక్టర్ సి ఆనందారామం తన ప్రసంగంలో - మన్నికకు మారు పేరు గోద్రెజ్ అనీ - కాబట్టి గోద్రెజ్ వారి ఏ ఉత్పత్తినైనా కొనడానికి వెనుకాడవలసిన పని లేదనీ అన్నారు

శ్రీ ఎల్ ఎమ్ కోట సేల్స్‌సూపర్‌వైజరు గోద్రెజ్ తరపున వందన సమర్పణ గావించారు

కార్యక్రమం చివరలో ఏర్పాటు చేసిన మిమిక్రీలో ధ్వన్యనుకరణ సామ్రాట్ శ్రీ నేరెళ్ళ వేణుమాదవ్ సుమారు అరగంట సేపు వివిద నాయకుల సినీనటుల గాయకుల స్వరాలను అనుకరించి శ్రోతలను నవ్వుల్లో ముంచెత్తారు □

మాతృ స్పర్శ

ప్రాణంతో వున్న బిడ్డని పురిట్లోనే పారేయాలంటే అది బయంకరానుబవం అనుబవించిన వారే గాని యితరులు వూహించలేని అనుబవం అంతటి శోకాన్ని బ్రతుకు మీది తీపితో దిగమింగి ఎలాగో బిడ్డను చెత్తడబ్బాలో వుంచగలిగింది దేవకమ్మ ఆమె చేతులు ఒణికాయి ఆక్షణాన్న దుఖాన్ని దిగమింగిందే గాని అది నిత్యం కడుపులో మండే మంటనీ దాన్నెవరూ చల్లార్చలేరనీ తానై ఎంత ప్రయత్నించినా చల్లారదనీ గ్రహించలేక పోయింది తర్వాత పడిన బాద తనకే తెలుసు

పాపిష్టి చెతులతో నిష్కపటి యైన చేతులతో పసిపాపను కడపటి సారిగా కటిక చీకటిలో కళ్ళుకానించి చూసుకుని తృప్తితీరా తడివి చూసుకుని హృదయానికి హత్తుకుని ముద్దులు కురిపించి వణుకుతున్న చేతులతో విడవలేక పాపను కుండీలో దిగవిడచిన క్షణాన తాను చేస్తున్నది హత్యను మించిన పాపమనిపించింది ఉరితీసేవాడు ఎలా నిర్వికారంగా ఉరితీస్తాడో అంత నిర్వికారంగా ఉరితీయలేక పోయింది చట్టం విదించిన శిక్షను అమలు జరిపేవాడికి తన పాపానికి వేరొకరిని శిక్షించడానికి తేడావుంది ఉరిశిక్ష అమలు జరిపేవాడు హత్య చేసినట్లుగాదు కన్నబిడ్డను ప్రాణాలతో పారవేయడం నేరమని ఏ చట్టాల్లోనూ వ్రాయబడి లేదు

లాంచన ప్రాయంగా ఒక ప్రాణిని ఉరితీయబోయే ముందు దోషమంట కుండా వుండాలని ఆ చోట ప్రార్ధనలు జరుపుతారు ప్రబుత్వం వారు కూడా

దేవకమ్మ కూడా ప్రార్ధించింది పాపను వదిలేస్తూ - బగవంతుడా! సంఘ కట్టు బాట్లను అదికమించింది నేనైతే నాకు పడాల్సిన శిక్షను తప్పించుకోటానికి ఈ బిడ్డకు శిక్ష విదిస్తున్నాను మొదట నన్ను క్షమించు ఈ బిడ్డను నీచేతిలో పెట్టానన్న నమ్మకంతో వెనుదిరుగుతున్నాను ఈ బిడ్డను రక్షించి తల్లివీ తండ్రివీ నీవై నన్ను రక్షించు! నిదయ తండ్రీ! నిదయ అంటూ దుఖం పెల్లుబకుండా కొంగు నోట్లో కుక్కుకుని మనసులోనే ప్రార్ధించి తన బాద్యత తీర్చుకుంది

బర్త శశికాంత్ చనిపోగానే దేవకమ్మలో కొత్త ఆశ తలెత్తింది ఎనిమిదేళ్ళుగా కడుపులో దావాగ్ని దాచుకో గల్గింది గాని యిపుడది లావాగా సుళ్ళు తిరుగుతోంది ఇపుడు తాను స్వతంత్రురాలు అన్వగలది తన బిడ్డ ఎక్కడున్నా వెదికి తెచ్చుకుని ఏదో వంకన తన వద్దనే వుంచి పెంచుకుంటే ఇపుడు ఆక్షేపించే వారు ఎవరూ వుండరు ఎవరి బిడ్డ? ఏమిటి సంగతి? అని ఒక వేళ ఎవరైనా అడిగినా ఏదో సమాదానం యివ్వొచ్చు

గాని ఎక్కడుంది తన బిడ్డ? ఎక్కడున్నట్లు? ఎక్కడని వెదకాలి? ఏ స్థితిలో వుందో?

తన బిడ్డని పోల్చుకోడానికి ప్రతి తల్లీ ఒక అనవాలు పెట్టుకుంటుంది ఏనాటి కైనా తన బిడ్డను తిరిగి కలుస్తానేమో, లేక ఆ భగవాన్ కలుపుతాడేమో అనే ఆశతోనే తన బిడ్డ వీపు మీద కుడి భుజం క్రిందుగా వున్న పుట్టుమచ్చను పదిలంగా మనసులో గుర్తుంచుకుంది దేవకమ్మ. బిడ్డకై అన్వేషిస్తూ వెనక్కి నడిచింది. క్షణక్షణానికి మారిపోతున్న ఈ ప్రపంచంలో ఆ నాడక్కడ వున్న కుండీ ఈ నాడక్కడ లేకపోవడంలో ఆశ్చర్యం లేదు.

ఒకప్పటి కాలవ ఒడ్డు ఇపుడు పార్కుగా రూపొందడంలోనూ ఆశ్చర్యం లేదు. నిరాశ ఎదురైంది దేవకమ్మకి అనాదలను ఆ దరించడంలో ఆమె ఆంతర్యం -ఏనాటికైనా అదృష్టముంటే తద్వారా తన బిడ్డ తనకు నేరుగా దొరకవచ్చు లేదా తన బిడ్డ ఆచూకేమైనా దొరకవచ్చు ననే ఆశ

తన ఆశ పక్వానికొచ్చిందో ఏమో నారాయణ చెప్పిన వివరాల్లో చెత్తకుండీలో దొరికిన పిల్ల లక్ష్మి అన్న మాట వినగానే, అనుమానం లేదు లక్ష్మి తన బిడ్డే అయ్యుంటుందని ఆక్షణాన్నే నమ్మింది దప్పిగొన్న వాడు ఎండమావిని చూసి భ్రమించినట్లు భ్రమించింది ఎందరో తన స్థితిలో చెత్తకుండీల నాశ్రయిస్తారని తెలియక కాదు తెల్సినా తన కూతురేనా లక్ష్మి ఆ పుట్టుమచ్చ వాలు రుజువుకి అని బావించింది

రాత్రి తొమ్మిది గంటలపుడు దీపం కాంతిలో చింపిరి తలతో చిరిగిన దుస్తుల్లో తన ఎదుట నిలచిన లక్ష్మిని చూసి తృళ్ళిపడింది దేవకమ్మ బగవాన్ అంటూ ఒకంత తడవు మూసిన కళ్ళు తెరపలేదు

అంత చింకిగావున్నా లక్ష్మిలో సుస్పష్టంగా మాదవి పోలికలు ! విషయాన్ని వెంటనే గ్రహించేసిన దేవకమ్మ పరిస్థితి తలక్రిందులైనందుకు తట్టుకో లేక కళ్ళు మూసుకుంది అనుమానం లేదు - లక్ష్మి శశికాంత్ కూతురే

ముమ్మూర్తులా తండ్రిని బోలిన కూతురు మాదవి ముమ్మూర్తులా ఆ మాదవినే పోలివున్న ఈ లక్ష్మి? అనుమానం లేదు శశికాంత్ కూతురే- అంటే! అంటే ఎవరో అబాగ్యురాలిని శశికాంత్ వంచించాడన్న మాట!

బడబాగ్నిని స్త్రీ గర్భానికే అంకితమిచ్చి పురుష బుజాలికే బాదనూ లేకుండా ఎందుకు చేశావు తండ్రీ! అంది బగవంతుడ్ని ఉద్దేశించి దేవకమ్మ

అమ్మగారూ లచ్చిమి! అంటున్నాడు నారాయణ

తన బిడ్డ ఈ బిడ్డ?

ఈ బిడ్డ తన బిడ్డ?

ఏదో ధ్వని పెద్దదై మార్మోగుతోంది

లక్ష్మి! అంటూ ఆ బిడ్డను తన బిడ్డగా తన హృదయానికి హత్తుకుంది దేవకమ్మ

హత్తుకుంటూ ప్రశ్నించింది-

ఇన్నాళ్ళుగా ఈ ప్రార్థన నీ చెవులకు సోక లేదుటయ్యా? అని

తానే దానికి సమాదానం చెప్పుకుంది

ఔనుగదూ! నీవు దేవుడివి నీవూ పురుషుడివే గదూ! అని లక్ష్మికి మాతృ స్పర్శ కొత్తగా వుంది □